షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

సంపుటి : 1   సంచిక : 230 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం, 02 జూన్ 2024పేజీలు 8 : వెల 3/-   ఒంగోలు

VOLUME : 01 ISSUE : 230 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE   July 02, 2024   PAGES : 8 PRICE : 3/-

## అమల్లోకి వచ్చిన కొత్త న్యాయవ్యవస్థ

### రాజధాని ఢిల్లీలో తొలి కేసు నమోదు
### హైదరాబాద్‌లో ద్విచక్రవాహనదారుడిపై కేసు

న్యూఢిల్లీ,జూలై1(షణ్ముఖవెలుగు): భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత కింద తొలి కేసు నమోదైంది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ వీధి వ్యాపారిపై కొత్త క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 కింద పోలీసులు

మిగతా 2లో..




శివుడి ఫోటోచూపిస్తూ.. శివుడినుంచి ప్రేరణపొందా
దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషిచేసింది
నీట్ పరీక్షలో అవతవకలపై ఎందుకు చర్చించరు
అధికార బిజెపిని ఏకి పారేసిన విపక్షనేత రాహుల్
పొత్తులను అపహాస్యం చేసి ఇప్పుడు అదే ఆధారం
మోడీ పాలనలో అయోధ్య మొదలు అన్నీ లీకులే
నీట్, నీట్ యూజిసి పరీక్షలన్నీ లీకులే
రాజ్యసభలో విమర్శలు గుప్పించిన ఖర్గే
లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం
బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్‌చేస్తూ తీవ్రవిమర్శలు
లోక్‌సభ నుంచి విపక్షం వాకౌట్
విపక్షాల నోరుమూయించేందుకు కుట్ర
దర్యాప్తు సంస్థల దుర్వినియోగం ఆపాలి
పార్లమెంట్ ముందు విపక్ష ఎంపిల ఆందోళన




# నోట్లరద్దు, జిఎస్టీతో దేశం అతలాకుతలం

న్యూఢిల్లీ,జూలై1(షణ్ముఖవెలుగు): లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై రచ్చ రాజుకుంది. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంతోనే బీజేపీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. శివుడి నుంచి తాను ప్రేరణ పొందానని , శివుడి ఫోటోను రాహుల్ గాంధీ లోక్‌సభలో చూపించారు. అయితే స్పీకర్ అభ్యంతరం తెలిపారు. శివుడి ఫోటోను చూపిస్తే తప్పవుతుందా..? అని రాహుల్ ప్రశ్నించారు. శివుడు శాంతికి ప్రతీక, హింసకు వ్యతిరేకమని.. బీజేపీ హిందువులకు వ్యతిరేకమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్. భగవాన్ శివుడి నుంచి తాను ప్రేరణ పొందినట్టు తెలిపారు. దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపేర్కొన్నారు. మిగతా 2లో..

# ఎన్టీఆర్ స్పూర్తితోనే పనిచేస్తున్నాం

### మళ్లీ 1995 నాటి సిఎంను చూస్తారు

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం
కొత్త ప్రభుత్వంలో పెన్షన్లతో కార్యక్రమాలకు శ్రీకారం
తనతో పాటు అధికారులు కూడా పరుగెత్తాల్సిందే
పెనుమాకలో పెన్షన్ల పంపిణీ చేపట్టిన సిఎం చంద్రబాబు
ఒకేరోజు 95శాతం పెన్షన్ల పంపిణీ
అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు



అమరావతి,.జూలై1(షణ్ముఖవెలుగు): ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగుపడిందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. సోమవారం ఉదయమే ఆన నేరుగా పెన్షన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్దిదారులతో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో మొదటగా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. అందరి ఆశీస్సులతో నాలుగోసారి సిఎంగా ప్రమాణం చేశానన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపులో మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం అని ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారనీ, ఆయన స్పూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతామన్నారు. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తామన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తన ఆలోచన అన్నారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలు చేశామని, వారికి చేయూతనివ్వడం సమాజం బాధ్యత. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు, అధికారులు సచివాలయ సిబ్బందితో పింఛన్ల పింపిణీ తమ వల్ల కాదన్నారు. పంపిణీ చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని వారికి ఆనాడే చెప్పానన్నారు. నేడు 1.25 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ జరుగుతోందన్నారు. దీనికి వాలంటీర్ల సహాయం కూడా తీసుకోవాలని చెప్పామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే రోజు ఐదు సంతకాలు పెట్టానన్నారు. మొదటిది మెగా డీఎస్సీ.. వీలైనంత త్వరగా టీచర్ల నియామకం చేపట్టే బాధ్యత తీసుకుంటానన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేశానన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై మూడోది పెట్టానన్నారు. రూ.5 కే భోజనం చేయొచ్చునన్నారు. త్వరలోనే 183 క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ప్రభుత్వానికి శక్తి వస్తే ప్రజలకు మరింత తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమది ప్రజా ప్రభుత్వం.. నిరంతరం వారికోసం పనిచేస్తాం అని అన్నారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ప్రభుత్వానికి సహకరించాలని చంద్రబాబు కోరారు. తవ్వుతున్న కొద్దీ గత ప్రభుత్వ తప్పులు, అప్పులే కనబడుతున్నాయి. గతంలో ప్రజల బతుకులను రివర్స్ చేశారు.. కోలుకుని మళ్లీ ముందుకు వెళ్లాలి. అందరం సమష్టిగా కలిసి పనిచేద్దాం. సంపద సృష్టించి ఆదాయం

మిగతా 2లో..



### ఆఖరిశ్వాసవరకు ప్రజలకోసమే
# పనిచేస్తా..

శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా ఉంటాం
చంద్రబాబు అనుభవమే రాష్ట్రానికి శ్రీరామరక్ష
గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరిస్తా
పిఠాపురానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చాకే ఊరేగించండి
జనసేన వీరమహిళలతో ఆత్మీయ సమావేశంలో పవన్ కళ్యాణ్

పిఠాపురం,జూలై1(షణ్ముఖవెలుగు): రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా ఉంటామని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పొట్టి శ్రీరాములు బలిదానం వల్లే మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. డొక్కా సీతమ్మ సేవల్ని మనమంతా నిత్యం స్మరించుకోవాలి. ఆమె పేరుతో కూడా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి. సమాజానికి ఏదైనా ఇవ్వాలనే ఆలోచనతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. ఆఖరిశ్వాస వరకు మిగతా 2లో..

## ఏపీలో మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కీలక ప్రకటన

విశాఖపట్నం,జూలై1(షణ్ముఖవెలుగు): ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. విశాఖలోని మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో 3 నూతన బస్సులను మిగతా 2లో..

## వివిధ శాఖల్లో డిప్యుటేషన్లలో ఉన్నవారికి స్థానచలనం

మాతృశాఖకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బదిలీ
డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు

అమరావతి,జూలై1(షణ్ముఖవెలుగు): సాధారణ పరిపాలనా శాఖలో భాగంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను వారి మాతృశాఖకు బదిలీ చేస్తూ ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతిలో రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.ఈశ్వర్‌రెడ్డిని

మిగతా 2లో..

### విభజన సమస్యలపై కూర్చుని
# మాట్లాడుకుందాం

ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు ప్రాముఖ్యం ఇద్దాం
తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ


అమరావతి,జూలై1(షణ్ముఖవెలుగు): రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలపై చర్చించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేద్దామంటూ ఎపి సిఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం, ఇరు రాష్ట్రాల పురోగతి, రాష్ట్రాల మధ్య సహకారం అంశాలపై రేవంత్ రెడ్డితో కలిసి పని చేసేందుకు తాను ఎదురుచూస్తుంటానంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలకమైన లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు చేస్తున్న విశేషమైన కృషికి అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అంకితభావం, మిగతా 2లో..



### ఎపి పునర్నిర్మాణానికి
# సహకరించండి

లోక్‌సభలో ఎంపి లావు కృష్ణదేవరాయలు

న్యూఢిల్లీ,జూలై1(షణ్ముఖవెలుగు): ఏపీ పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం సందర్భంగా లోక్ సభలో మాట్లాడారు. ఏపీ ప్రజలు 90శాతం సీట్లు,56 శాతం ఓట్లతో ఎన్డీఏ కూటమిని గెలిపించారని చెప్పారు. ఏపీ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. పోలవరం,అమరావతి నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఏపీకి రావాల్సిన రెవిన్యూ గ్రాంట్స్ విడుదల చేయాలని అన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన విద్యాసంస్థల నిర్మాణం వేగంగా చేయాలన్నారు. వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తి చేస్తే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని లావు కృష్ణదేవరాయలు పేర్కొన్నారు.



# 4న ఢిల్లీకి సిఎం చంద్రబాబు!!

ఎపికి నిధులపై కేంద్రంతో చర్చించే ఛాన్స్

అమరావతి,జూలై1(షణ్ముఖవెలుగు): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జులై 4న దిల్లీకి వెళ్లనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆయన హస్తిన పర్యటనకు వెళ్తున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.



కేంద్రం ప్రవేశ పెట్టబోయే బ్జడెట్‌లో ఏపీకి కేటాయింపులు, కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి గతంలో రావాల్సిన నిధులు, కొత్తగా తెచ్చుకోవాల్సిన పథకాలపై నిర్మలా సీతారామన్‌తో చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం తీసుకున్న అప్పుల నుంచి తేరుకొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన మద్దతును కోరడంతో పాటు రాష్ట్రానికి విరివిగా నిధులు అందించి అమరావతి, పోలవరం నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సీఎం అయ్యాక తొలిసారి వెళ్తున్నందున ప్రధాని నరేంద్ర మోదీని సైతం కలిసే అవకాశం కూడా ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

ప్రస్తుతం కేంద్ర బ్జడెట్‌పై కసరత్తు కొనసాగుతోంది. శాఖల వారీగా సమీక్షలు, వివిధ రంగాల నిపుణుల ద్వారా బ్జడెట్ కేటాయింపు అంశాలపై చర్చలు జరుగుతోన్న నేపథ్యంలో చంద్రబాబు పర్యటన కీలక ప్రాధాన్యం సంతరించుకుంది.

మరోవైపు, పోలవరానికి సంబంధించి అంతర్జాతీయ నిపుణులు పరిశీలించి ఒకట్రెండు రోజుల్లో నివేదికను కొలిక్కి తెచ్చి సీఎం చంద్రబాబు, కేంద్రానికి సమర్పించే అవకాశం ఉంది. దీంతో ఇటీవల పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు.. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలనే విషయంపై కేంద్ర జలశక్తి అధికారులతోనూ చర్చించే అవకాశం కనబడుతోంది.

## లద్దాఖ్ దుర్ఘటనలో ఎపికి చెందిన ముగ్గురు

జవాన్ల భౌతికకాయాలు గన్నవరం చేరిక
ఘనంగా నివాళి అర్పించి స్వస్థలాలకు తరలింపు
జవాన్ల మృతిపై తీవ్ర ఆవేదన చెందిన సిఎం చంద్రబాబు

విజయవాడ,జూలై1(షణ్ముఖవెలుగు): జమ్మూకాశ్మీర్లో జరిగిన ప్రమాదంలో ఏపీకి చెందిన ముగ్గురు జవాన్లు వీరమరణం పొందారు. లద్దాఖ్ లో నది దాటుతూ యుద్ధట్యాంక్ కొట్టుకుపోయిన ఘటనలో ప్రాణాలు కోల్పోచిన వారిలో ఎపికి చెందిన ముగ్గురు జవాన్లు ఉన్నారు. అందులో కృష్ణాజిల్లా పెడన మండలం చేవెంద్రకు చెందిన సాదరబోయిన నాగరాజు, బాపట్లజిల్లా జిల్లాకు చెందిన సుభాన్ ఖాన్, ప్రకాశంజిల్లాకి చెందిన ఎం.ఆర్కే రెడ్డి

మిగతా 2లో..

# నోట్లరద్దు, జీఎస్టీతో దేశం అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి..

భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. సభలో కొన్ని ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారకులైన వారికి.. అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే.. తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు. ప్రొఫెషనల్ పరీక్ష అయిన 'నీట్'ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 700 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం.. జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా.. ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటని విపక్షనేత రాహుల్ ప్రశ్నించారు. హిందుత్వ పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతుందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తాను దేవుడితో నేరుగా మాట్లాడతానని మోదీ చెప్పారు.. నోట్ల రద్దు చేయాలని దేవుడే మోదీకి చెప్పి ఉంటారంటూ రాహుల్ పేర్కొన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సర్వనాశనం చేశారని.. ఉద్యోగాలు లేక యువత అల్లాడుతోందన్నారు. అగ్నివీర్ పథకంపై తీవ్ర విమర్శలు చేశారు. అగ్నివీర్ జవాన్లు యుద్ధంలో చనిపోతే అమర జవాన్ హోదా లభించదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ సారి గుజరాత్ లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని.. రాసిపెట్టుకోండంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రైతులను పట్టించుకోలేదని.. 700 మంది చనిపోయారని తెలిపారు. అయోధ్యలో భూముల్ని లాక్కొని విమానాశ్రయం నిర్మించారంటూ ఆరోపించారు. అయోధ్య బీజేపీ సొత్తు కాదని,.. ఇదే అంశాన్ని ప్రజలు ఎన్నికల్లో ప్రూవ్ చేసారని అన్నారు.

అయోధ్యలో ప్రజల్ని మందిరం దగ్గరకు కూడా రానివ్వలేదని మండిపడ్డారు. అయోధ్య ఓపెనింగ్ కి కార్పొరేట్ పెద్దలను మాత్రమే ఆహ్వానించారని అన్నారు.అక్కడ అంబానీ, అదానీలు మాత్రమే ఉన్నారని అన్నారు. రామజన్మ భూమి బీజేపీకి మాత్రమే సొంతం కాదని ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. మోదీ వారణాసిలో బతికి బయటపడ్డారని అన్నారు. హిందూ సమాజం అంటే బీజేపీ, ఆర్ఎస్ఎస్ మాత్రమే కాదని అన్నారు. హిందూ సమాజం అంటే ఒక్క మోదీనే కాదని, సభలో ఉన్నవారు, బయట ఉన్నవారంతా హిందువులే అని అన్నారు. కాగా.. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. తన మైక్‌ను ఎందుకు కట్ చేస్తున్నారని రాహుల్ ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ , అమిత్‌షా మండిపడ్డారు. దేశ ప్రజలను ఎమ్జర్జెన్సీ పేరుతో జైల్లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు అమిత్‌షా. సిక్కుల ఊచకోతను మర్చిపోయారా అని రాహుల్‌ను ప్రశ్నించారు. రాహుల్ తన వ్యాఖ్యలకు దేశ ప్రజలకు , హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు అభ్యంతరం తెలిపారు.. రాహుల్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ దూబే స్పీకర్ ను కోరారు. పార్లమెంటు సమావేశాలు ఆరోరోజు సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. నీట్‌పై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు సభ నుండి వాకౌట్ చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై బిజెపి నేత అనురాగ్ ఠాకూర్ చర్చను ప్రారంభించడంతో ప్రతిపక్ష సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. ప్రతిపక్ష నేతగా ఎంపికైన రాహుల్ గాంధీకి బిజెపి ఎంపి అభినందనలు తెలిపారు. ఇన్నాళ్లు రాహుల్ గాంధీ బాధ్యత లేకుండా అధికారంలో కొనసాగారని, ఇప్పుడు ఆయనకు అధికారంతో పాటు బాధ్యత కూడా వహించాల్సి వుంటుందని అన్నారు. ఇప్పుడు మూడోసారి ప్రధాని అయిన మోడీకి పరీక్ష కాదని, ప్రతిపక్షాలకు పరీక్ష అని అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. పార్లమెంటును ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో దార్శనికత, దిశానిర్దేశర లేదని అన్నారు. పేదలు, దళితులు, మైనారిటీల గురించి ప్రస్తావించలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒకప్పుడు పొత్తులను అపహాస్యం చేశారని, ఇప్పుడు అదే పొత్తులపైనే ఆధారపడ్డారని ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలంటించారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఖర్గే మాట్లాడారు. మోడీ సినిమాలో అన్ని లీకేజీలే ఉన్నాయని, నీట్ యూజీ లీక్ చేశారని, నీట్ పిజి రద్దు చేశారని, అయోధ్య రామాలయం పైకప్పు నుంచి వర్షపు నీరు లీక్ అయ్యిందని దుయ్యబట్టారు. ఏటా 20 లక్షల ఉద్యోగాల మాట హామీ ఏమైందని, మోడీ ఎన్నికల ప్రచారంలో అబద్దాలు చెప్పడంతో పాటు కుల, మత, భాషా పరంగా ప్రజలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు 200కు పైగా ప్రసంగాలు ఇచ్చారని, మోడీ 117 ఎన్నికల ప్రచార సభలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, కానీ ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు విపక్షాల అకౌంట్లు ఫ్రీజ్ చేశారని, విపక్షాల ప్రచారాన్ని ఎన్నో రకాలుగా అడ్డుకున్నారని, విపక్షాలను అణగదొక్కడం మోడీకి అలవాటుగా మారిందని ఖర్గే మండిపడ్డారు. చందా దేవో? దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారిందని, ఇడి, సిబిఐ, ఐటిని ఇష్టం వచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం వాడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వాలు పడగొట్టడం నేతలను కొనడం కామన్‌గా మారిందని, ప్రభుత్వాలను పడగొట్టడం ప్రజాస్వామ్యానికి అవమానం కాదా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలను పడగొట్టారని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, కేజీవ్రాల్‌కు ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేశారని, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రభుత్వం దుర్వినియోగం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు సోమవారం పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన తెలిపారు. పార్లమెంట్‌లో మకర ద్వారానికి దారితీసే మెట్లపైన నిలబడి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్, టిఎంసి, ఆప్‌తోసహా ఇండియా కూటమి ఎంపీలు నిరసన తెలిపారు. ప్రతిపక్షం నోరు మూయించడానికి దర్యాప్తు సంస్థల దుర్వినియోగాన్ని నిలిపివేయాలి, బిజెపిలో చేరి అవినీతికి లైసెన్సు తెచుకోండి అన్న నినాదాలు గల ప్లకార్డులను వారు ప్రదర్శించారు. జైలులో నిలబడి ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ఫోటోలతో కూడిన పోస్టర్లను ఆప్ ఎంపీలు కొందరు ప్రదర్శించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో కేజీవ్రాల్‌ను జులై 12 వరకు జుడిషియల్ కస్టడీకి అప్పగిస్తూ స్థానిక కోర్టు జూన్ 29న ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ప్రతిపక్ష ఎంపీలు ఈ నిరసన చేయడం గమనార్హం. మనీ లాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేయడంతో ఐదు నెలలుగా జైలులో ఉన్న జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో గత శుక్రవారం విడుదలయ్యారు.

## అమల్లోకి వచ్చిన కొత్త న్యాయవ్యవస్థ

మొదటిపేజీ తరువాయి..


ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేశ రాజధానిలో ఒక వీధి వ్యాపారి రోడ్డుపై వాటర్ బాటిళ్లు, గుట్కా, బీడీ, సిగరెట్లు అమ్మడాన్ని పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు. అతడి తాత్కాలిక దుకాణం ఎన్‌డీఆర్ఎస్ సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కింద ఉంది. దానివల్ల రహదారిపై రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో దానిని వేరేచోటుకు తరలించమని అతడికి పోలీసులు పలుమార్లు చెప్పినా ప్రయోజనం లేకపోయింది. దానివల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వీడియో తీసి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆ వీధి వ్యాపారిని బిహార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఇంతకుముందు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కేసు నమోదైంది. నెంబర్ ప్లేట్ లేకుండా నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడిపై కొత్త చట్టంకింద కేసు నమోదు చేశారు. సెక్షన్ 281 బీఎన్ఎస్, ఎంవీ యాక్ట్ కింద పోలీసులు ఎఫ్ఐఆర్‌ను డిజిటల్ గా నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చార్మినార్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు వెళుతున్న నెంబర్ ప్లేట్ లేని వాహనాన్ని గుర్తించారు. వీరిలో ఒకరు గిల్ వర్కర్ కాగా.. మరొకరు హోటల్? వర్కర్? వీరు ఇంటికివెళుతున్నారు. బీఎన్ఎస్ చట్టం కింద నోటీసులు జారీ చేశామని విచారణ జరుగుతుందని తెలిపారు. ఇంకా సైబరాబాద్ పరిధిలోని జగద్గిరిగుట్టలో 194 సెక్షన్ కింద రెండు ఆత్మహత్యలు కేసులు నమోదు చేశారు. ఇవి గతంలో 174 సెక్షన్ పరిధిలోకి వస్తాయి.

## ఏపీలో మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..లాభ నష్టాలతో ప్రమేయం లేకుండా సిబ్బంది సేవలు అందిస్తున్నారన్నారు. ఆర్టీసీపై తనకు పూర్తి అవగాహన ఉందని చెప్పారు. సంస్థలో మరింత పురోగతి సాధిద్దామని తెలిపారు. కార్మికుడు - ప్రయాణికుడు రెండు కళ్లు లాంటి వారని చెప్పారు. కార్మికుడు సంతోషంగా ఉంటేనే సంస్థ బాగుంటుందని అన్నారు. నష్టాలు వచ్చాయని వదిలేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. గతంలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. ఏపీ ఆర్టీసీకి వేలాది కోట్ల ఆస్తులు ఉన్నాయన్నారు. ఆస్తులను అమ్ముకోవడం గత ప్రభుత్వం పనితనమని విమర్శించారు. కార్గో, కొరియర్ సర్వీస్‌లు ప్రారంభిస్తామని ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తాము వెనుకడుగు వేయమని కార్మికుల న్యాయపరమైన డిమాండ్లు నెరవేరస్తామని హామీ ఇచ్చారు. 1400 కొత్త బస్సులు ఏపీకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లు అందరికీ అందుబాటులో ఉంటానని మాటిచ్చారు. ఒక్కో జోన్‌లో రెండు నెలలకు ఒకసారి పర్యటిస్తానని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## విభజన సమస్యలపై కూర్చుని మాట్లాడుకుందాం



మొదటిపేజీ తరువాయి..

నాయకత్వం తెలంగాణ పురోగతి, అభివృద్ధికి గొప్ప సహకారం అందిస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయాక ఏర్పడ్డ విభజన సమస్యలను పరిష్కరించుకోవడం కోసం లేఖ రాసినట్లు చంద్రబాబు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రయోజనం కోసం విభజన సమస్యల పరిష్కారం దిశగా సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. తద్వారా విభజన సమస్యలపై చర్చించుకుందామని.. పొరుగు రాష్ట్రాలుగా పరస్పర సహకారాలు అందించుకుందామని చంద్రబాబు తెలిపారు. తనదైన ముద్ర వేస్తూ పరిపాలన సాగిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు. మీ చిత్తశుద్ధి, నాయకత్వ పటిమ తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయి.

తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్న మనం రెండు రాష్ట్రాల సమగ్ర, సుస్థిర అభివృద్ధి కోసం పరస్పరం సహకారం అందించుకోవాలి. ఇప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు గడిచాయి. పునర్విభజన చట్టం ప్రకారం ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉండగా అవన్నీ ఇంకా పెండింగ్‌లోనే ఉండిపోయాయి. వాటి కారణంగా మన రెండు రాష్ట్రాల్లో సంక్షేమం, ఇతర అంశాలకు అడ్డంకిగా మారుతోంది. వీటన్నింటిని మనం కూర్చొని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకోసం జూలై 6న శనివారం మధ్యాహ్నం మీ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసుకొందామని నేను ప్రతిపాదిస్తున్నాను. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కీలకమైన సమస్యలు ఇలా ముఖాముఖి సమావేశంలో కూర్చొని చర్చించుకుంటేనే పరిష్కారం అవుతాయి. ఇరు రాష్ట్రాలకు లబ్ధికలిగే విధంగా పరస్పరం సహకరించుకోవాలి. మన భేటీ సత్ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాను' అని చంద్రబాబు లేఖలో రాశారు.

## ఆఖరిశ్వాసవరకు ప్రజలకోసమే పనిచేస్తా..




మొదటిపేజీ తరువాయి..

ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు. పవన్ కల్యాణ్ పిఠాపురంలో పర్యటించారు. గొల్లప్రోలులో జనసేన వీరమహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇప్పుడు నేను కేవలం ఎమ్మెల్యేను మాత్రమే కాదు.. ఎన్డీయేకు అండగా నిలబడ్డ వ్యక్తిని. పిఠాపురం అభివృద్ధికి ఏం చేయగలనా అని నిత్యం ఆలోచిస్తున్నా. పిఠాపురాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తా. పిఠాపురానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చాకే నన్ను ఊరేగించండి' అన్నారు. 'కేంద్ర పథకం జల్ జీవన్ మిషన్ గురించి అధికారులతో మాట్లాడా. ఈ మిషన్‌కు కేంద్రం నుంచి బాగా నిధులు వస్తాయి. రాష్ట్ర వాటా ఇస్తే చాలు.. కేంద్రం నుంచి పూర్తిగా నిధులు వస్తాయి. కీలకమైన గ్రామీణాభివృద్ధి శాఖ పనులను గత పాలకులు విస్మరించారు. మండుటెండల్ని సైతం లెక్క చేయకుండా ఎన్నికల్లో నా కోసం పనిచేశారు. ఏమిచ్చి జనసైనికుల రుణం తీర్చుకోగలను. నేను అనుకున్న ఆశయం కోసం మీరంతా చేతులు కలిపినందుకు ఎన్నిసార్లు శిరస్సు వంచి నమస్కరించినా ఆ కృతజ్ఞత సరిపోదు. అరాచక పాలన, దాష్టీకాలను ఎదురొడ్డి మరీ నిలబడ్డారు. మీరంతా జనసేనకు బలం ఇవ్వడం కాదు.. ఐదుకోట్ల మంది ప్రజలకు బలాన్నిచ్చారు. జనసేన నేతలు లేని ఊరుంటుందేమో నాకు తెలియదు గానీ.. జనసైనికులు, వీరమహిళలు లేని ఊరుండదని పవన్ వ్యాఖ్యానించారు. నావి కీలక శాఖలు. గెలిచాక ఎందుకు రాలేదంటే నాకు ఊరేగింపులు ఇష్టం లేదు. నేరుగా పనిలోకి వెళ్ళలనుకున్నా. కృతజ్ఞత పెన్షన్లు ఇవ్వడం ద్వారా చాటాలనుకున్నా. నా శాఖలపై అధ్యయనం మొదలుపెట్టాను. దివ్యాంగులు గతంలో చాలా నష్టపోయారు. పీఆర్ శాఖలో అడ్డగోలుగా వైసిపి నిధులు మళ్లించింది. నా శాఖలో నా వైపు అవినీతి ఉండదు. గోదావరి జిల్లాల్లో అనేక చోట్ల 80 శాతం చేపల చెరువులు.. కానీ తాగడానికి నీళ్లు లేవు. జల్ జీవన్ మిషన్‌కు కేంద్రం నిధులు ఇస్తుంది. కానీ గత వైసీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. రుషికొండలో విలాస భవనం అవసరమా? నా కొత్త క్యాంప్ ఆఫీస్‌కు నా ఫర్నిచర్ నేనే తెచ్చుకుంటా అని చెప్పా. నా శాఖలో ఆర్థిక అక్రమాలు చాలా చేశారు. మేము అద్భుతాలు చేస్తాం అని చెప్పము. కానీ జవాబుదారీతనం గా ఉంటాం అని పవన్ స్పష్టం చేశారు. పిఠాపురంలో తాగునీటి సమస్య తీర్చాలన్నారు. పెన్షన్లు ఇంకా అందని వారికి అందేలా చూస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో పంచాయతీలను ఎంచుకుని పారిశుధ్యం, తాగునీటి సమస్య తీర్చుతామన్నారు. పనిచేసి నియోజకవర్గంలో విజయయాత్ర చేస్తానన్నారు. ప్రజల మన్ననలు పొందాక తనకు తాను ఎమ్మెల్యే గా ప్రకటించుకుంటానని వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. చంద్రబాబు అపార అనుభవం వలనే ఈరోజు పెన్షన్లు ఇవ్వగలిగామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ అరాచకాలు సరిదిద్ది రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లగలిగేది చంద్రబాబే అని అన్నారు. ప్రజలు తనకు సుస్థిర స్థానం ఇచ్చారన్నారు. ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు చిటికెలో పరిష్కారం కావని వెల్లడించారు. కూటమికి ఓటు వేయకపోయినా అర్హత ఉంటే పెన్షన్ వస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లు పెన్షన్ల కోసం ఒక్కొక్కరి వద్ద రూ.300 వరకు లంచం తీసుకున్నారని ఆరోపించారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఆగిపోతాయని ప్రచారం చేశారని మండిపడ్డారు. కానీ కూటమి ప్రభుత్వంలో సచివాలయాల ద్వారా చాలా వేగంగా పంచామన్నారు. కానీ ఎక్కడైనా పెన్షన్లు ఆగాయా అని ప్రశ్నించారు. అధికార వ్యవస్థను వైసీపీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. మళ్ళీ తాము వ్యవస్థలను బాగు చేస్తున్నామన్నారు. పౌరసరఫరాల శాఖలో ఎన్ని వేల టన్నుల బియ్యం పట్టుకున్నారో తెలుసుకదా అని అన్నారు. గోడౌన్‌లో ఎంత బియ్యం పెట్టుకున్నారో తెలుసుకదా అని తెలిపారు. అది ప్రజల డబ్బన్నారు. ఇది కరప్షన్ ప్రభుత్వమన్నారు. 'వైసీపీ ఇంకా మమ్మల్ని తిడుతున్నా మేము మాట్లాడడం లేదు. కానీ మీ అవినీతి బయటకు తీస్తాం. చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. ఇన్నో వందల కోట్లు సంపాదించాను నేను సినిమాల్లో. అలాంటి నేను పంచాయతీ శాఖలో నాలుగు గంటలు కూర్చుంటే చాలా అవినీతి కనిపించింది అని తెలిపారు. అసెంబ్లీ సీట్లలో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించినట్లే రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రక్షిత నీరు అందిస్తామన్నారు. అరకు వెళ్లి అన్ని గ్రామాలు చూడాలని.. అక్కడ ప్రజల సమస్యలు అన్ని చూసి పరిష్కరించాలి అనుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పనిచేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

పెంచుతాం.. పెంచిన దాన్ని పంచుతాం. మీ అందరి అభిమానం చూరగొని లోకేశ్ ఇక్కడి నుంచి పోటీ చేశారు. మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీతో ఆయన్ను గెలిపించారు. వైసిపి నేతలు ఐదేళ్ల పాటు ప్రజలను అణగదొక్కారు. పెట్టుబడులు పెట్టేందుకు భయపడే పరిస్థితి కల్పించారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఇప్పటివరకూ రూ. 1,939 కోట్లు ఖర్చు చేసేవారని.. ఇప్పుడు అదనంగా మరో రూ.819 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పెనుమాక గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ వేదికపై సీఎం చంద్రబాబు కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. ఎస్టీ వాడల్లో పర్యటించానని బనావత్ రాములుకు వృద్ధాప్య పెన్షన్, అయన కుమార్తె సాయికు వితంతు ఫించన్ రూ.7 వేలు అందించానని చెప్పారు. అలాగే ఇల్లు కట్టుకునేందుకు లక్షా 80 వేలు ఆర్థిక సాయం ఇస్తానని.. వెంటనే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చానన్నారు. ప్రతి ఏడాదికి రూ. 33,100 కోట్లు పేదవారి పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో లక్షా 65 వేల కోట్లు పెన్షన్ల కోసం కేటాయిస్తామని తెలిపారు. పెంచిన పెన్షన్లు ఇస్తామని చెప్పిన హామీని 24 రోజుల్లోనే పూర్తి చేయడం తమ కమిట్మెంట్ అని చెప్పారు. ఎన్టీఆర్ హయాంలో రూ. 35తో ప్రారంభమైన పెన్షన్ ఇప్పుడు రూ. 4వేలకు చేరిందన్నారు. తన ప్రభుత్వ హయాంలోనే రూ. 2,840 పెరిగిందని వెల్లడించారు. గత ఐదేళ్ల పాలన ఒక పీడకల అని విమర్శించారు. ఇలా ఆనందంగా మాట్లాడుకున్న రోజులు గతంలో లేవన్నారు. గతంలో ఏపీ బ్రాండ్ దెబ్బతినిందని చెప్పారు. ప్రభుత్వం దివాలా తీసింది.. అప్పు ఎంతుందో తనకు, తనతోపాటు ఆఫీసర్లకు కూడా తెలియడం లేదన్నారు. పోలవరం పూర్తై ఉంటే ప్రతి ఎకరాకు నీరు ఇచ్చేవాళ్ళమన్నారు. ఎలాంటి వారు సీఎంగా ఉండాలో నిరూపించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అబద్దాలకోరును శాశ్వతంగా రాజీయాల నుంచి భూసమాధి చేస్తామన్నారు. ప్రజలకు సేవకులుగా ఉంటాం తప్ప పెత్తందారులుగా కాదని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రతి ఒక్క పేదవాడి ఆదాయం పెంచి పేదరికం లేని సమాజం చూడాలన్నదే తన ఆశయం అని స్పష్టం చేశారు. మళ్లీ 1995 నాటి సిఎంను చూస్తారని, పాలనలో వేగంగా దూసుకుపోతానని సిఎం చంద్రబాబు అన్నారు. తన ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా మారాలని అన్నారు. పెనుమాక సభలో మాట్లాడుతూ ప్రజల సంఓిమం లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని అన్నారు. గతంలో పరదాల సీఎంను మనం చూశామని.. ఇప్పుడు ప్రజల ముఖ్యమంత్రిని చూస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం మంగళగిరి



నియోజకవర్గం పెనుమాకలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్, చంద్రబాబు మధ్య సరదా సంభాషణ జరిగింది. అధికారులు సెట్ అయ్యేందుకు ఇంకా టైమ్ పడుతుందనుకుంటా సర్.. ఇంకా పరదాలు కడుతున్నారు అని లోకేశ్ అనగానే.. లేదు సెట్ అయ్యారని చంద్రబాబు బదులిచ్చారు. కొంతమంది ఇంకా పరదాలు కట్టడం మానుకోలేదని.. బతిమిలాడి తీయిస్తున్నామని లోకేశ్ చెప్పారు. మళ్లీ అలాంటివి పునరావృతమైతే పరదాలు కట్టినవారిని సస్పెండ్ చేయడం తప్ప వేరే మార్గం ఉండదని సీఎం అన్నారు. ఎవరైనా సరే పాత రోజులు మరిచిపోవాలి. ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవు. రివర్స్ పోయే బండిని పాజిటివ్ వైపు నడిపిస్తున్నాం. స్పీడ్ పెంచడం తప్ప వెనక్కి వెళ్లే పరిస్థితి ఎవరికీ ఉండకూడదు. ఆ ఆలోచనే రాకూడదు. అలా ఉండకపోతే ఒక్క షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తే అందరూ సెట్ అయిపోతారు. దానికి నేను సిద్ధంగా ఉన్నా. ప్రారంభం కాబట్టి స్లోగా వెళ్తున్నా.. ఇక స్పీడ్ పెంచాలి. ఈ ప్రభుత్వంలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. చరిత్ర గుర్తు పెట్టుకోవాలి. నువ్వు కూడా అప్పట్లో కుర్రాడివి. నీకు కూడా ఐడియా లేదు. అప్పట్లో హైదరాబాద్ నుంచి బయల్దేరుతున్నానంటే రాష్ట్రం మొత్తం రెడ్ అలర్ట్ ఉండేది. ఇప్పుడు అంతలా ఉండదు కానీ.. తప్పు చేస్తే మాత్రం ఎవర్నీ వదిలిపెట్టను. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి'అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం, మంత్రి లోకేశ్ మధ్య సంభాషణ జరుగుతున్న సమయంలో సభలో నవ్వులు పూశాయి. రాష్ట్ర చరిత్రలో నేడు రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీగతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 95 శాతం పింఛన్ల అందజేత కార్యక్రమం సాగింది. అధికారులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 95 శాతం పైగా పింఛన్లు పంపిణీ చేసి సరికొత్త రికార్డును సెట్ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి నెలలోనే ఒకేరోజులో 95 శాతం పైగా పింఛన్లు పంపిణీ చేయడంపై అధికార యంత్రాంగాన్ని, ఇంటింటికీ పింఛను పంపిణీలో నేరుగా పాల్గొన్న గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఒక్క రోజులో ఈ స్థాయిలో పింఛన్ల పంపిణీ జరగలేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. సమర్థ నాయకత్వం ఉంటే ఉద్యోగులు ఎంత అద్భుతంగా పనిచేయగలరు అనేది పింఛన్ల పంపిణీతో మరోసారి రుజువు అయ్యిందని సిఎం అన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ సిఎం అభినందనలు తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు తీర్చడంలో ప్రభుత్వ ఉద్యోగుల సహకారం ప్రభుత్వానికి ఎంతో అవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## వివిధ శాఖల్లో డిప్యుటేషన్లలో ఉన్నవారికి స్థానచలనం

మొదటిపేజీ తరువాయి..

మంగళగిరిలో డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే కర్నూలు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ ఎన్ పూజితకు కడప, అనంతపురం జిల్లాల అదనపు బాధ్యతల తప్పించమే కాకుండా.. డీజీపీ కార్యాలయంలో వెంటనే రిపోర్టు చేయాలని ఆమెకు స్పష్టం చేశారు. విజయవాడ రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కరీముల్లా షరీఫ్‌కు తిరుపతి, కర్నూలు జిల్లాల బాధ్యతలను సైతం అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఇక గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వర్ రావుకు అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో డీజీ స్పష్టం చేశారు.

## లద్దాఖ్ దుర్ఘటనలో ఏపికి చెందిన ముగ్గురు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నారు. వారి పార్థివదేహాలకు ఎయిర్ పోర్టు టెర్మినల్ వద్ద ఆర్మీ లాంఛనాలతో అధికారులు నివాళులర్పించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక ఆర్మీ వాహనాల్లో పార్థివ దేహాలను స్వస్థలాలకు తరలించారు. కాగా.. తూర్పు లద్దాఖ్ లోని సాసర్ బ్రాంగ్సా సమీపంలో షియోక్ నదీప్రవాహంలో ఆర్మీ ట్యాంక్ కొట్టుకుపోయిన ప్రమాదంలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం రాత్రి వారు టీ 72 యుద్ధ ట్యాంక్ పై నదిని దాటుతుండగా, అకస్మాత్తుగా నీటిమట్టం పెరగడంతో, ఆ ప్రవాహంలో ట్యాంకు కొట్టుకుపోయింది. ఆ ట్యాంక్ లో ఉన్న జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (ఏఅక్ష) సహా ఐదుగురు భారత ఆర్మీ (ఒఖీఒజ) జవాన్లు నీటిలో మునిగిపోయి చనిపోయారు. యుద్ధ ట్యాంక్ లతో నదిని దాటే విషయంలో శిక్షణ పొందుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం.దౌలత్ బేగ్ ఓల్డీ ప్రాంతంలో జరిగిన సైనిక శిక్షణ కార్యక్రమం నుంచి వైదొలగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని రక్షణ శాఖ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. సహాయక బృందాలు సంఘటనా స్థలానికి వెంటనే చేరుకున్నప్పటికీ నదీ ప్రవాహం, నీటి మట్టం తీవ్రంగా ఉండటంతో వారిని కాపాడలేకపోయారని వెల్లడించింది. తూర్పు లద్దాఖ్ లో విధులు నిర్వహిస్తూ ఐదుగురు వీర జవాన్లను కోల్పోవడంపై భారత సైన్యం విచారం వ్యక్తం చేసిందని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. అందులో ఏపీకి చెందిన జవాన్లు ముగ్గురు ఉన్నారు. వీరి భౌతిక కాయాలు గన్నవరం చేరుకున్నాయి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఏపీ సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. లద్దాఖ్‌లోటీ-72 యుద్ధ ట్యాంకు కొటఌట్టుకుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. లద్దాఖ్‌లో నదిదాటే ప్రయత్నంలో సైనికులు చనిపోయారన్న ఘటన తనను కలచివేసిందన్నారు. లద్దాఖ్‌లో జరిగిన ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు జవాన్ల మృతి పట్ల మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జవాన్ల కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ ముగ్గురు జవాన్ల పార్థివదేహాలను గ్వాలియర్ నుంచి విజయవాడకు ఎయిర్‌ఫోర్స్ విమానంలో తీసుకొచ్చిన అధికారులు.. వారి స్వస్థలాలకు తరలించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పేద ప్రజలకి పెన్షన్లు అందచేసిన మంత్రి డాక్టర్ డోలా





(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 1)
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ గత మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం రూ.7 వేలు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు అందిస్తున్నామని రాష్ట్రా సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఉదయం కొండపి నియోజకవర్గం, టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు మంత్రి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో పండగలాంటి వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంతకుముందు 3,000 రూపాయలు ఉన్న పెన్షన్ ని 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే నినాదం తో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్ ఈ రోజు అందించడం జరుగుచున్నదని, త్వరలో కొత్త పింఛన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇంటికే వెళ్ళి పింఛన్ అందించడం జరిగిందని మంత్రి అన్నారు. ప్రజా సేవకుడిగా, పేద ప్రజల పట్ల వున్న చిత్తశుద్ధికి ఇది తార్కాణం అని మంత్రి అన్నారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం 2 వేల

4

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 1)
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన లబ్ధిదారులకు గత మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం రూ.7 వేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు అందిస్తున్నామని రాష్ట్రా సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఉదయం కొండపి నియోజక వర్గం, టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో పండగలాంటి వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంతకుముందు 3,000 రూపాయలు ఉన్న పెన్షన్‌ని 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే నినాదం తో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్న దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్ ఈ రోజు అందించడం జరుగుచున్నదని, త్వరలో కొత్త పింఛన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం

## పేదలకు పెన్షన్లు అందచేసిన మంత్రి బాల వీరాంజనేయ స్వామి





రూపాయలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్‌ను 15 రోజులలో 4 వేల రూపాయలకు పెంచి, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించి మూడు నెలల పెంచిన పెన్షన్ 3 వేల రూపాయలతో కలిపి 7 వేల రూపాయలను జులై 1వ తేదీనే

4

# పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రథమ కర్తవ్యం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)
పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం, వృద్ధులు, వితంతువులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి పార్టీల లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. ఒంగోలు నగరంలోని 16వ డివిజన్ బాలాజీ నగర్, 9వ డివిజన్ లోని పులివెంకటరెడ్డి కాలనీ, 3వ డివిజన్ లోని ఎన్టీఆర్ కాలనీ, 50వ డివిజన్ లోని వెంకటేశ్వర కాలనీ, 33వ డివిజన్ లోని జడ్పీ కాలనీ , 27వ డివిజన్ లోని జయరాం థియేటర్ ప్రాంతం నందు సుడిగాలి పర్యటన చేసి గ్రామ, వార్డు, సచివాలయ,క్షేత్ర స్థాయి సిబ్బందితో వృద్ధులు,వితంతువులు, వంటరి మహిళలు, దివ్యాంగులకు పండుగ వాతావరణంలో పెన్షన్ అందజేశారు. జనార్దన్ మాట్లాడుతూ ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లు వేసి గెలిపించారో వాటిని నెరవేర్చడం, పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.

సామాజిక పెన్షన్ ప్రదాత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ పేరు ప్రతిపాదించి "ఎన్టీఆర్ భరోసా" పథకంతో అందజేయడం జరిగిందని అన్నారు.వృద్ధులు, వితంతువులు, వంటరి మహిళలు,ట్రాన్స్ జెండర్, డప్పు కళా కారులకు మూడువేలు ఇస్తున్న పెన్షన్ నాలుగు వేలు,మూడు నెలల బఖాయిలతోపాటు ఏడు వేలు అందిస్తూ, దివ్యాంగులకు మూడు వేలు ఇస్తున్న పెన్షన్ ఆరు వేలు,తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి 5వేల నుండి 15 వేలు,కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకొన్న వారికి 5వేల నుండి 10 వేలకు పెంచి ఇవ్వడం జరిగిందని అన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ మీ సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచే మీకు మంచి చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 32853 మంది లబ్ధిదారులు ఉండగా, 22,34,11,000 రూపాయలు అందజేయడం జరిగుతుందని శాసన సభ్యులు జనార్దన్ తెలియజేసారు. రాష్ట్రంలో 28 వర్గాలకు చెందిన 65,18,496 (తరువాయి 4లో...)

# రాష్ట్ర చరిత్రలో చందబ్రాబు నిలిచిపోయారు

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, జె పంగులూరు, జులై 1)
రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరు చెరిగిపోదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొండమంజులూరు గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ పంపిణీని విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ఎక్కువ నగదును పెన్షన్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డ్ అని, సామాజిక పెన్షన్ పెంపుతో రాష్ట చరిత్రలో చందబ్రాబు నాయుడు నిలిచిపోయారని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీల లో భాగంగా ఒక్కసారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వడమే కాక ఇచ్చిన హామీ ప్రకారం ఏప్రిల్,మే, జూన్ మూడు నెలలకు సంభంధించి మూడు వేల రూపాయలు కలిపి మొత్తం 7వేల రూపాయలు లబ్ధిదా రులకు పంపిణీ చేసి మాట నిలుపుకున్నారని అన్నారు.టిడిపి ప్రభుత్వం ఇచ్చిన (తరువాయి 4లో...)

# పింఛన్ల పంపిణీలో చేతివాటం పై ఎమ్మెల్యే ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 1)
సామాజిక పెన్షన్ల పంపిణీలు సచివాలయ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించిన సంఘటన పై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను భాగంగా సామాజిక పింఛన్ ను 3000 నుండి 4000 కి పెంచారు పెరిగిన పింఛన్ ఏప్రిల్ నెల నుండే అమల్లోకి వస్తుందని తెలపడంతో లబ్ధిదారులకు మొత్తం 7000 రూపాయలు అందజేస్తున్నారు రోప్వే కాలనీలోని సచివాలయ ఉద్యోగి లబ్ధిదారులకు 6500 ఇవ్వటంతో లబ్ధిదారులు విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులకు దృష్టికి తీసుకెళ్లారు, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ లబ్ధిదారుల వద్ద చేతివాటం చూపిస్తున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు, దీంతో కమిషనర్ 9వ వార్డులో లబ్ధిదారులతో చర్చించి వారి ఫిర్యాదు మేరకు ఉద్యోగిని సస్పెండ్ చేశారు.

# పేద ప్రజలకి పెన్షన్లు అందచేసిన మంత్రి డాక్టర్ డోలా

స్వయంగా లబ్ధిదారుల ఇంటికే వెళ్ళి పింఛన్ అందించడం జరిగిందని మంత్రి అన్నారు. ప్రజా సేవకుడిగా, పేద ప్రజల పట్ల వున్న చిత్తశుద్ధికి ఇది తార్కాణం అని మంత్రి అన్నారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం 2 వేల రూపాయలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్ ను 15 రోజులలో 4 వేల రూపాయలకు పెంచి,ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మార్చి ,ఏప్రిల్, మే నెలలకు సంబంధించి మూడునెలల పెంచిన పెన్షన్ 3 వేల రూపాయలతో కలిపి 7 వేల రూపాయలను జులై,1వ తేదీనే అందించామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. పెన్షన్ పెంపుతో పేదలందరి కళ్ళల్లో ఎంతో ఆనందం కనపడుతున్నదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి చెప్పారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 91 వేల 534 మందికి ఈ రోజు 199 కోట్ల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండపి నియోజక వర్గంలో 43,429 మందికి 29.63 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో చంద్రబాబు నిలిచిపోయారు





మాటకు కట్టబడి ఉంటుందని చిత్తశుద్ధి తో చెప్పిన ప్రకారం పెంచిన పింఛన్లు పంపిణీ జరుగుతోందని తెలిపారు. రానున్న ఐదేళ్లలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి పథంలో నడిపేందుకు ముందుంటుందని తెలిపారు. చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతిశీల రాష్ట్రంగా చేసుకోవడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని,అద్దంకి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని అన్నారు,ప్రజలకు ఉపయోగపడే సాగు, తాగు నీటి పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైలు పై సంతకం పెట్టారని త్వరలో రాష్ట్రానికి పరిశ్రమలు తెప్పించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారని. పేద, సాధారణ, మధ్యతరగతి రైతుల భూములు కబ్జా చేసేందుకే జగన్ రెడ్డి భూ హక్కు చట్టం తీసుకొచ్చాడని, రెండవ సంతకం టైట్లింగ్ చట్టం రద్దుపై పెట్టి రైతులను విముక్తి చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అనంతరం కొండమంజులూరు గ్రామంలో కోటేశ్వరరావు నర్సరీ ఫామ్స్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాచి చల్లార్చిన నీటిని తాగాలి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 1)** మండలంలో సోమవారం ప్రాథమిక వైద్యాధికారు అయినటువంటి డాక్టర్ హను సందీప్, సిబ్బంది డయేరియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సోమవారం నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ముప్పలపాడు స్కూల్ నందు పిల్లలకు డయేరియా కార్యక్రమం గురించి వివరించారు. మనము ఆహారము తీసుకునే ముందు, మలవిసర్జన తరువాత చేతులు పరిశుభ్రంగా కడగాలన్నారు. ఎవరికైనా వాంతులు విరోచనాలు ఉన్నచో వెంటనే తెలియపరచవలనని సూచనలు ఇచ్చారు. కాచి చల్లార్చిన నీటిని తాగవలెనని సూచించారు. ఈగలు వాలిన పదార్థములను తినరాదని పిల్లలకు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతి గ్రామం నందు ఈరోజు ప్రారంభించడం జరిగినది. ప్రతి గ్రామమునందు, పీహెచ్‌సీ నందు, ఓఆర్ఎస్ నందు జింక్ కార్నర్లు ఏర్పాటు చేయడం జరిగింది, మండలంలోని ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని , సీజన్ వ్యాధుల గురించి డాక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వెంకట చెన్నయ్య, సూపర్వైజర్స్, ఆరోగ్య సిబ్బంది, ఆషాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రథమ కర్తవ్యం





లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని, 4408 కోట్లరూపాయలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. పెన్షన్ పెంపు వల్ల ప్రభుత్వంపై అదనంగా 819 కోట్లు భారం పడుతుందని ప్రజా శ్రేయస్సు కోసం నూతన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం లో పెన్షన్ పథకం చేపట్టడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు క్షేత్ర స్థాయిలో అధికారులు, సచివాలయం సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.





# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం



ధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. పెన్షన్ పెంపుతో పేదలందరి కళ్ళల్లో ఎంతో ఆనందం కనపడుతున్నదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి చెప్పారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 91 వేల 534 మందికి ఈ రోజు 199 కోట్ల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండపి నియోజక వర్గంలో 43,429 మందికి 29.63 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# న్యాయ చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

- ఇక నుండి కొత్త చట్టాలు అమలు
- పోలీస్‌లకు ప్రజలు సహకరించాలి












**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇంచార్జ్, జులై 1)** భారత ప్రభుత్వం బ్రిటీష్ చట్టాలకు స్వస్తి చెప్పి నూతనంగా తెచ్చిన నూతన చట్టాలు భారత న్యాయ సంహిత ఇతర చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సింగరాయకొండ పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ మేరకు సోమవారం సింగరాయకొండ కందుకూరు రోడ్డు, ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌ల వద్ద ప్రజలకు వీధి సమావేశాల ద్వారా భారత ప్రభుత్వం కొత్తగా తెచ్చిన క్రిమినల్ చట్టం, ఎవిడెన్స్ చట్టం దాని ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు.గతంలో ఉన్న చట్టాలకు కొత్త రూపం, కొత్త సవరణలు, నేరానికి తగిన శిక్షలు, విచారణ కాల పరిమితి,నేర పరిశోధన కాల పరిమితి చట్టం, ఎవిడెన్స్ చట్టం గురించి సిఐ దాచేపల్లి రంగనాథ్ పాల్గొన్నారు.

# గొల్లపల్లి పింఛన్ పంపిణీలో బిజెపి నాయకులు



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 1)** మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీలో భారతీయ జనతా పార్టీ గ్రామ నాయకులు మీసాల నాగేశ్వరరావు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు పంపిణీ కార్యక్రమంలో పింఛన్‌దారులకు పింఛను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎల్లంటి శ్రీనివాసులు, గొల్లపల్లి గ్రామ బిజెపి నాయకులు కొమ్మల పెంచలయ్య కొమ్మల ప్రసాద్ పాల్గొన్నారు.

# మర్లపాడు గ్రామంలో పెన్షన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మర్లపాడు, జులై 1)
ఆంధ్ర ప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జులై 1వ తేదీన పింఛన్ల పండుగ " కార్యక్రమం మర్లపాడు గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపి నాయకులు దార్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ముత్తినేని హరిబాబు, ఎంపీటీసీ చుండూరి వేణు, దార్ల రమేష్, లకంతోటి శివాజీ, దార్ల కోటేశ్వరరావు, సచివాలయం ఉద్యోగి శ్రీనివాసరెడ్డి మరియు టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామూరు పట్టణంలో పింఛన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 1)
పామూరు పట్టణంలోని సచివాలయం -2 పరిధిలో ఇంటింటికి పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, నిరుకట్టు నాయబ్



రసూల్, టీడీపీ నాయకులు ఇండ్ల నరసింహ, చాంద్ బాషా ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# డయేరియా పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)
ప్రకాశం జిల్లా పొదిలి నేతపాలెంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డయేరియాపై అవగాహన సదస్సులో పొదిలి నగర పంచాయితీ కమీషనర్ ఎల్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు డయేరియా పై అవగాహన కలిగి ఉండాలని వాంతులు, మోషన్స్ ద్వారా శరీరం క్షిణించి సరైన సమయంలో వైద్యం అందించక పోతే మనిషి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. మంచినీరు శుభ్రపరుచుకొని తాగాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, చెత్త ను ఎక్కడంటే అక్కడ పడేయకుండా డస్ట్ ఫిన్ లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర, టీడీపీ జిల్లా ముస్లిం మైనార్టి సెల్ అదేక్షులు షేక్.రసూల్, అరిక రాము,ముల్లా, జిలానీ, ముజీబ్, హాజరత్, ఎఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లను పంపిణీ చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)
మండలంలోని కుంచేపల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ (పండు) పాల్గొని పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పింఛన్‌దారులు, కుంచేపల్లి గ్రామ అధ్యక్షుడు పేరం గోవిందరెడ్డి, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పంపిణీ అమలు

## ఎర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 1)
రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సోమవారం ఒక పండుగ వాతావరణంలో ఎన్డీఏ కూటమి ద్వారా నెలకొందని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. పెద్దారవీడు మండలం సానికవరం మద్దలకట్ట గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3000 రూపాయలు ఉన్న వృద్ధుల వితంతువుల పెన్షన్లను ఒకేసారి 4000 రూపాయలకు పెంచారు అని గత మూడు నెలల నుంచి ఉన్న బకాయిలు మొత్తం కలపి 7వేల రూపాయల మొత్తం ఇప్పుడు పంపిణీ చేస్తున్నామని, అదేవిధంగా 3000 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్‌ను 6000 రూపాయల కు పెంచి పంపిణీ చేస్తున్నామని ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తెలుగుదేశం ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలకు పింఛన్‌దారులు క్షీరాభిషేకం చేశారు . అతి త్వరలోనే శ్రీ పోలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా కేంద్రంగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పూర్తి చేయబోతున్నారనే విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు ఆలోచన చేయాల్సిన విషయం ఎంతైనా ఉందని రాబోయే రోజులలో ఎర్రగొండపాలెం మార్కాపురం గిద్దలూరు ఈ ప్రాంతం అంత కూడా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సస్యశ్యామలం కాబోతుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అన్ని వార్డులలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం నాయకులతో కలిసి సచివాలయం సిబ్బంది పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు, దుగ్గంపూడి కొండారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో అవినీతిని విచారణ చేయించాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసిన జీవీ రెడ్డి

## ప్రకాశం జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను అన్ని సౌకర్యాలు కల్పించాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 1)
జిల్లా కేంద్రంలో ఉన్న రిమ్స్, మార్కాపురం జిల్లా ఏరియా వైద్యశాల కనిగిరి. గిద్దలూరు, ఎర్రగొండపాలెం హాస్పిటల్ లో కనీస వసతులు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి శనివారం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ విజయవాడ జిల్లా ఇన్చార్జి జీవి రెడ్డి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా వైద్యశాలలో జరిగే అవినీతి గురించి వారికి వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ బాధితులు ఎక్కువగా ఉండటం వలన సిఎస్ పురం మండలంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడం వల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడం ఇబ్బందిగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సానికులంగా స్పందించి వైద్యశాలలో ఎక్కడైతే అవినీతి జరిగిందో వాటన్నిటిని విచారణ చేపించే మార్గం చేస్తానన్నాడు. వైద్యశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజలకు అన్ని విధాలుగా హాస్పటల్లో కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యశాలలకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైన ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలానే ప్రభుత్వ హాస్పిటల్స్ లలో పనిచేసే డాక్టర్స్ అందరూ కూడా ప్రైవేట్ ప్రాక్టీస్ ద్వారా ప్రభుత్వ హాస్పిటల్స్‌ను నిర్వీర్యం చేస్తున్నారని వాటిపై కూడా దృష్టి సారించి ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండేటట్లు చూడమని మంత్రి గారిని జీవి రెడ్డి కోరారు. మార్కాపురం ప్రాంతంలో మెడికల్ కాలేజ్‌ని సందర్శించాలని జీవీ రెడ్డి కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాట్లు రెడీ చేసుకుని కచ్చితంగా మార్కాపురం వస్తానన్నారని జీవి రెడ్డి తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధిలో టీడీపీ ముందంజ

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 1)
మార్కాపురం మండలంలో దరిమడుగు గ్రామంలో పింఛన్ పండుగ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఒక పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వయంగా పింఛన్ దారుల ఇంటికి వెళ్లి పెంచిన పెన్షన్లు 4వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి 3 వేలు మొత్తంగా రూ.7,000, దివ్యాంగులకు రూ.6,000, కిడ్నీ బాధితులకు రూ.10,000 ఇంటింటికి తిరిగి పింఛన్ పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పింఛన్‌దారులకు చెప్పిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు తెలిపారు. సంక్షేమం అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని కందుల నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజనల్ అధికారి బివియన్ సాయికుమార్, ఎంపీడీవో తోట చందన, పంచాయతీరాజ్ ఏఈ ఎంవీ మోహన్ రాజ్ , పంచాయతి కార్యదర్శి నారాయణరెడ్డి, సచివాలయం సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు మార్కాపురం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, రాష్ట్ర నాయకులు దూదేకుల మస్తానయ్య, మాలపాటి వెంకటరెడ్డి, జవ్వాజి వెంకట రామంజుల రెడ్డి , జవ్వాజి కృష్ణారెడ్డి జవ్వాజి మల్లికార్జున్ రెడ్డి ముదిరెడ్డి అశోక్ రెడ్డి, నల్ల రెడ్డి కృష్ణారెడ్డి, నల్లారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గుమ్మ నాగార్జున, గుమ్మ గంగరాజు, జనసేన పార్టీ నాయకులు దూదేకుల చిన్న కసిం, దూదేకుల ఖాజావలి పాల్గొన్నారు.

# కనిగిరి వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

## జిల్లా కలెక్టర్‌కు వినతి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 1)
గ్రీవెన్స్ సెల్‌లో సిఐటియు తరఫున జిల్లా కలెక్టర్‌కు కనిగిరి వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించరాదని వినతి పత్రం సమర్పించారు. కనిగిరి మున్సిపాలిటీలో చెప్పుల బజారు, ప్రధాన వీధుల్లో 250 మందికి పైగా వీధి వ్యాపారులు మున్సిపాలిటీకి ఆక్రమణ పను చెల్లిస్తూ, విద్యుత్ శాఖ ద్వారా మీటర్లు పొంది అనేక సంవత్సరం నుండి జీవనం పొందు తున్నారు. కనిగిరి మున్సిపల్ కమిషనర్ వీధి వ్యాపారులకు ప్రత్యా మ్నాయం చూపకుండా, నోటీసులు ఇవ్వకుండా, తొలగింపులు లేకుండానే ఏకపక్షంగా ఈరోజు చెప్పులు బజార్లోని రోడ్డు మార్జిన్ వ్యాపారులను ఖాళీ చేయుటకు ప్రోక్లైన్లు, ట్రాక్టర్ ద్వారా రావడం జరిగింది. చిరు వ్యాపారులందరూ తమ జీవనోపాధిని దెబ్బతీసే చర్యలు విరమించుకోవాలని కోరుతూ కనిగిరిలో ఆందోళన చేస్తున్నారు. ఈ విషయంపై సిఐటియు జిల్లా కమిటీ తరఫున సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జీవి కొండారెడ్డి గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్‌ను కలిసి వీధి వ్యాపారుల ఉపాధిని దెబ్బతీయకుండా ఆదుకోవాలని కోరడమైనది. చట్టాలను విస్మరించి ఏకపక్షంగా వెళుతున్న కనిగిరి మున్సిపల్ కమిషనర్ గారి తొందరపాటు చర్యలను సరిదిద్దాలని విన్నవించడమైనది. వీధి వ్యాపారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గౌరవ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి కనిగిరి మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నడిబొడ్డున ఉన్న చెప్పులు బజార్లో చర్చి స్థలం చుట్టూ 50 సంవత్సరాల నుండి వీధి వ్యాపారులు వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. అలాగే పామూరు బస్టాండ్ సెంటర్ నుండిఆర్టీసీ బస్టాండ్ పాయింట్ వరకు, కొత్తూరు వరకు, పట్టణంలో వివిధ ప్రాంతాల్లో వీధి వ్యాపారులుగా ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వ వీధి వ్యాపారులచట్ట ప్రకారం గుర్తింపు కార్డులు ఇవ్వాల్సి ఉండగా కనిగిరి మున్సిపాలిటీలో ఇంతవరకు ఇవ్వలేదన్నారు. మెయిన్ రోడ్డులో ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లో కొంత భాగం కేటాయించి షాపులు నిర్మించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, వీధి వ్యాపారులకు ఉపాధి కలుగుతుందని ఈ తరహా దర్శిలో చేశారని కనిగిరి పట్టణంలో కూడా అలాగే చేయాలని డిమాండ్ చేశారు. సైడ్ కాలువ ఆధునీకరణ కు నిధులు రాకుండానే సైడ్ కాలువ శుభ్రం పేరుతో చెప్పుల బజార్ లోని షాపులను ఖాళీ చేయించడం సబబు కాదు. తక్షణమే మున్సిపల్ అధికారులు కనిగిరి పట్టణంలో ఉండే వీధి వ్యాపారుల ను సర్వే చేసి లిస్టు తయారు చేయాలని, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయం చూపించేంతవరకు బలవంతంగా ఖాళీ చేయొద్దని కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా అవసరమైన సర్దుబాట్లు చేయాలని చెప్పారు. రెవిన్యూ, పోలీసు శాఖ సమన్వయంగా సమస్యను పరిష్కరించాలి తప్ప బలవంతంగా ఖాళీ చేయించి వీధి వ్యాపారుల ఉపాధిని దెబ్బతీసే చర్యలు చేపట్టరాదని కోరారు. వీధి వ్యాపారులు తమ ఉపాధికై చేపట్టిన ఉద్యమానికి సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.

# పింఛన్‌దారుల్లో నూతన ఉత్తేజం





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 1)
మండలంలోని పలు గ్రామాల్లో ఈరోజు పండుగ వాతావరణం కనిపించింది. ముప్పల్లపాడు ఉదయం 6:30గంటలకు తెలుగుదేశం కార్యకర్తల ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామంలో సామాజిక పింఛన్లు పెంచిన సందర్భంగా గ్రామంలో నూతన ఉతేజం పింఛన్‌దారుల్లో కనిపించింది. 3000 నుండి 4 వేల రూపాయలకు పెంచడం వల్ల, దివ్యాంగుల పెన్షన్ ఒక్కసారి మూడు వేల నుంచి 6000కు పెంచడంతో వారిలో ఆత్మ ధైర్యాన్ని నింపింది. జగన్ ప్రభుత్వం దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూసిందని గ్రామపార్టీ అధ్యక్షుడు హనుమారెడ్డి తెలిపారు. గ్రామంలో పింఛన్ల కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది డి సంధ్య, డి శారద, సిహెచ్ నరసయ్య, రవి, ఈవి నారాయణ, నారాయణ పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు డి హనుమారెడ్డి, రంగయ్య, బొప్పారాజు పరుశురాం, డి వెంకటేశ్వరరెడ్డి, కే శేషయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, పి బాల చెన్నయ్య పాల్గొన్నారు.

## ఆశావర్కర్‌లకు లాల్‌ఫౌండేషన్ భోజనాలు ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

ప్రకాశం జిల్లా ఆశా వర్కర్ల రెండు రోజుల శిక్షణా తరగతులకు హాజరైన దాదాపు రెండు వందల మంది ఆశా వర్కర్లకి భోజనాలు ఏర్పాటు చేసుకొనుటకు లాల్ ఫాండేషన్ తరపున అఖిబ్ అహమ్మద్ రూ.10,000(పది వేల రూపాయలు)ఆర్ధిక సహాయంగా అందించారు. లాల్ ఫౌండేషన్ తరపున షేక్ రసూల్,బండి అశోక్,షేక్ బాజీ కరీముల్లా జిల్లా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు ఐ రాఘవమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పి కల్పన ఆశా వర్కర్లు పరిశుద్ధం, జే సుశీలలకు ఆ చెక్‌ను అందచేశారు. ఈ సందర్భంగా వారు లాల్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# 21వ వార్డులో పింఛన్ పంపిణీ పాల్గొన్న ఇమ్మడి కాశీనాథ్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 1)

ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మార్కాపురం పట్టణం 21వ వార్డు నందు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారుజ ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 3,000 రూపాయలు ఉన్న వృద్ధులు, వితంతువుల పెన్షన్లను ఒకేసారి 4,000 రూపాయలకు పెంచారని, అదే విధంగా గత మూడు నెలల నుండి ఉన్న బకాయిలు మొత్తం కలిపి 7,000 రూపాయలు పంపిణీ చెయ్యడం, అలాగే 4,000 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్లను 6,000 రూపాయలకు పెంచడం ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, తిరుపతయ్య, మట్టం శ్రీనివాసులు, ఇ శ్రీనివాసులు, ఇ.పిచ్చయ్య, అనిల్ సింగ్ , జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వీల్ చైర్, శ్రవణ యంత్రాలు పంపిణీ

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ఒంగోలు గ్రీవెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఒక వీల్ చైర్, రెండు శ్రవణయంత్రములను ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా దరఖాస్తులకు అందజేశారు. ఒంగోలుకు చెందిన షేక్ రఫీక్ తనకు వీల్ చైర్‌ను మద్రిపూడి మండలం చెందిన పద్మనాభం సురేష్, బల్లికురవకి చెందిన ముత్తూరు శీను అను బధిరులు తమకు శ్రవణ యంత్రములు ఇప్పించాల్సిందిగా గ్రీవెన్స్ లో కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే దివ్యాంగుల సంక్షేమ శాఖను తగు చర్య నిమిత్తం ఆదేశించారు. దీంతో ఆ శాఖ సహాయ సంచాలకులు అర్చన వీల్ చైర్, శ్రవణ యంత్రములను సమకూర్చారు. సదరు పరికరాలను గ్రీవెన్స్ హాలు నందు కలెక్టర్ తమీమ్ అన్సారీ దరఖాస్తుదారులకు పంపిణీ చేశారు.





# అతిసార వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారీ




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 1)

ప్రకాశం భవన్ నందు సోమవారం మీ కోసం సమావేశ మందిరంలో అతిసార వ్యాధి నివారిద్దాం కార్యక్రమునకు సంబదించిన గోడ పత్రములను, కరపత్రములను కలెక్టర్ తమ్మిమ్ అన్సారీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా అతిసార వ్యాధి ప్రబలకుండా చూడాలని అది మన అందరి బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం వారు సూచించిన విధముగా అన్ని నివారణ పద్ధతులను పాటించాలని తెలిపారు అదే విధముగా గృహ సందర్శములో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ రెండు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ లను అందించడం జరుగుతుంది ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ ద్రావణంను తయారు చేయు విధానమును ఆషా, ఎ.యన్.యమ్. మరియు సి.హెచ్.ఓ.లు వారి పరిధిలోని గ్రామా మరియు వార్డులోను తాయారు చేయు విధానమును చేసి చూపించదరు ఎవరికీ అయినను అతిసార వ్యాధి ప్రమాద సంకేతాలు అనగా మూడు కంటే ఎక్కవగా పలుచగా మల విసర్జన చేయటం, వాంతులు కావటం, తల్లి పాలు త్రాగకపోవటం , నీరసముగా ఉండటం, మగతగా మరియు అపస్మారకస్థితి లోకి వెళ్ళటం మొదలగు లక్షణాలు గుర్తించిన వెంటనే సమీపములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోకి కానీ ఏరియా ఆసుపత్రి కి కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులకు కానీ 108 వాహనము ద్వారా వెంటనే తరలించవలసినదిగా కోరారు. అదే విధంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ అతిసార నివారణ కార్యక్రములో భాగముగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలము నందు టోల్ ఫ్రీ నెంబర్ 95154324799 ను ఎరు చేశారని, ఈ నెంబర్ 24/7 ఎల్లవేళలా సిబ్బందితో ప్రజలకు అందుబాటులో ఉంటుందని కావున ప్రజలు అందరు అతిసార వ్యాధి కి సంబదించిన సమాచారమును, సహాయమును పొందవచ్చునని తెలిపారు గ్రామ, పట్టణంలలో లైన్ డిపార్ట్మెంట్ అయిన పంచాయితీ రాజ్, మునిసిపాలిటీ, గ్రామీణ నీటి సరఫరా, మాత, శిశు అభివృద్ధి శాఖ, మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులతో సమన్వయం చేసుకొని ప్రకాశం జిల్లాలో అతిసార ప్రబలకుండా అందరు కలిసికట్టుగా పనిచేయవలసినదిగా కోరారు. ఈ కార్యాక్రమలో డిఐఓ డాక్టర్ పద్మజ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## పండుగలా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 1)

సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మాచర్ల నియోజకవర్గం లో పండుగల నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకు లాగా 3000 రూపాయలుగా ఉన్న పింఛన్ ను ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు పెంచారని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇప్పటివరకు పింఛన్ల పెంపులో రూ.2850 పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. అనంతరం మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాలలో విస్తృతంగా పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను భాగంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సంతకాలు చేశారని అందులోని మూడవ హామీ పింఛన్ల పంపిణీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మర దుర్గారావు కుర్రి శివారెడ్డి పులుసు శివారెడ్డి ఎనుముల కేశవరెడ్డి జానకిరామయ్య లక్ష్మీనారాయణ అబ్బిరెడ్డి వీరాస్వామి పంగులూరు పుల్లయ్య పంగులూరు అంజయ్య బాబు ఖాన్ మదర్సా సుమంత్ రెడ్డి వెంకటేశ్వర్లు పుల్లారావు ఎలమంద ప్రసాద్ లాల మస్తాన్ జానీ బాలకృష్ణ నాగేశ్వరరావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామేపల్లిలో గుడిలో ఎంపిటిసి ఆకుపాటి ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై1)

కామేపల్లి ఆలయంలో పామూరు రెండో ప్రాదేశిక ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గాడి మాధవ, నీరుకట్టు నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.



# పండగ వాతావరణంలో పెన్షన్‌ల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 1)**

ఎన్నికలవేళ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం దత్తత తీసుకున్న 24వ డివిజన్ లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో స్థానిక కార్పొరేటర్ ఆరవ శాంతి, 24 వ. డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఆరవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. చెప్పినమాటకి కట్టుబడి ఉండే వ్యక్తి చంద్రబాబు నాయుడు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెన్షన్ ల నగదు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుదేనని, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలసి ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనటం నాకు చాలా సంతోషంగా ఉందని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, గత ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అన్నిరకాలుగా దివాళా తీసినా, అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాటప్రకారం జులై నెలలో



అవ్వాతాతలకు 7 వేల రూపాయల పెన్షన్ ఇంటింటికి అందజేసినట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎక్కడికక్కడ వాడవాడలా ఉద్యోగులు, నాయకులు కలసి పండగ వాతావరణంలో పెన్షన్ లను పంపిణీ చేస్తున్నామన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు అపూర్వ స్పందన





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 1)**

మాచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం సమీపంలోని అన్నా క్యాంటీన్ ఇటీవల తిరిగి ప్రారంభించారు, ప్రారంభం అయినటువంటి స్పందన లభించింది. గడచిన ఐదు సంవత్సరాలుగా అన్నా క్యాంటీన్ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు పడ్డామని పలువురు కార్మికులు తమ మనోగతాన్ని వెల్లడించారు. అన్నా క్యాంటీన్ నిర్వహణకు సహకరిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులకు తిరిగి ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పింఛన్ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గుర్రం చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ఎంబేటి ప్రవీణ్ పాల్గొన్నారు.

## పొదిలిలో పింఛన్ పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశానుసారం పొదిలి పట్టణంలో రథం రోడ్డులోని శ్రీ వాసవి అపార్ట్మెంట్ సమీపంలో 13, 14 వార్డుల సంబంధించి పింఛన్లను 5వ సచివాలయం వారి ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ వీరి సతీమణి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గునుపూడి మాధవి, పొదిలి పట్టణ మాజీ సర్పంచ్ కాటూరి చిన్న బాబు చేతుల మీదుగా పింఛన్‌దారులకు రూ.7000 నగదును అందజేశారు. తొలుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో 236 బూత్ కన్వీనర్ దీవ్వెల మురళి, పొదిలి మాజీ ఉపసర్పంచ్ జిల్లాని భాష, టీడీపీ నాయకులు సామి రాజ, ఊరుకూటి వెంకటేశ్వర్లు, ఒగ్గు వెంకట రామయ్య, అప్పల సత్యనారాయణ, భూమా కోటి, షరాబు మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉలిచి గ్రామంలో పింఛన్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)**

ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో జూలై ఒకటవ తేదీ ఉదయం ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక సాధికార పెన్షన్లు పెంచి, పాత బకాయిలు ఇచ్చిన సందర్భంగా గ్రామంలోని పెన్షనర్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొగాకు సమాఖ్య మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనీయుడు అని అన్నారు. ఏ ఆధారం లేని వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చుంచు సింగయ్య, యర్రంనేని నరసింహారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.కాంచన, యర్రంనేని వెంకట శేషయ్య, పిల్లుట్ల సుధాకర్ రావు, కావూరి అశోక్, కాటి అంజయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ

### పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 1)**

రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఎన్టీఆర్ భరోసా ఫంక్షన్ పెంపు కార్యక్రమంలో భాగంగా గౌరవ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, దిశ నిర్దేశంతో శ్రీకాళహస్తి పట్టణంలోని 13వ వార్డు (ముత్యాలమ్మ గుడి వీధి) నందు పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపు కార్యక్రమంలో భాగంగా ఒక పండుగ వాతావరణంలో సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించడం జరిగింది, అనంతరం కాసరం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల హామీ నేపథ్యంలో నారా చంద్రబాబు నాయుడు వృద్ధులను, వికలాంగులను ,వితంతువులను, అక్కున చేర్చుకునే దిశగా బహుత్తరమైనటువంటి ప్రణాళికను రూపకల్పన చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు తమ ఇంటిలో ఒక దైవంగా చంద్రన్నను భావించే తరుణం ఏర్పడింది అని అభివర్ణించడం జరిగింది. గత ప్రభుత్వం లబ్ధిదారులకు పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని దశలవారీగా పెంచుకుంటూ వాళ్ళ ఆశలను, వాళ్ళ అవసరాలను నీరుగార్చే దిశగా శ్రీకారం చుట్టడం జరిగిందని విశ్లేషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వాయి హేమంత్ రాయల్, బి రేణుకాదేవి, వాకచర్ల గుర్రపు శెట్టి, జనసేన జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్, కటికం సుబ్రహ్మణ్యం, తుమ్మ భరత్,కటికం చందు, కటికం మహేష్, పురుషోత్తం నాయుడు, జై సారథి,సంధ్యారాణి, మహేశ్వరి, దివ్య ,నరేంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పంచాయతీలో పింఛన్ పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 1)**

రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలలో ఒక పథకమైన ఎన్టీఆర్ పెన్షన్ పథకంలో భాగంగా తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం కల్లూరు పంచాయతీలో సోమవారం పెన్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దొరవారిసత్రం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుర్రం చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి ఏంభేటి ప్రవీణ్ పాల్గొన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, డబుల్ ఇంజన్ సర్కార్ల ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో జీతం తీసుకోకుండా ప్రజాసేవ చేసే మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అని తెలిపారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం చంద్రబాబు

### మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 1)**

దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో అవ్వ తాతలకు, వికలాంగులకు, దివ్యాంగులకు , వితంతువులకు, డప్పు కళా కారులకు, ఒంటరి మహిళ లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నారా చంద్రబాబు నాయుడు అని పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పెరిగిన పింఛన్ ఇవ్వడం వల్ల అన్ని వర్గాల ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారని దేవరాజు గట్టు పంచాయతీలో ప్రతి గడపకు వెళుతూ పింఛన్ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో ఉదయం 6 గంటలకే తలుపు తట్టిన సచివాలయం ఉద్యోగులు అవ్వ, తాతలను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లు పంపిణీ చేసిన సచివాలయ ఉద్యోగులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమలరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పింఛన్‌దారులకు భరోసనిస్తూ వారి మనలను పొందే విధంగా పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు, ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు తిరుమలరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, కాలంగి సత్యనారాయణ, తిరుమలరెడ్డి కృష్ణారెడ్డి, తిప్పన బోయిన నాగరాజు, వెన్న లక్ష్మీరెడ్డి, ఆవుల సుబ్బారావు, తిప్పనపోయిన వెంకట సుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పింఛన్ల పెంపు పంపిణీలో మంత్రి ఆనంతో కలిసి పంపిణీ చేసిన మండల బిజెపి నేతలు





**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 1)**

మండలం కేంద్రమైన చేజర్ల ఎస్సీ కాలనీలో, బోడిపాడు గ్రామంలో రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం పింఛన్ల పెంపు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భత్తల కృష్ణయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు, మండల ప్రధాన కార్యదర్శులు లాలి వెంకటయ్య, కామంచి భద్రయ్య, గొల్లపల్లి బిజెపి నాయకులు మీసాల నాగేశ్వరరావు, మండల దళిత మోర్చా అధ్యక్షులు ఎల్లంటి శ్రీనివాసులు, కొమ్మల ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు తెల్లబాటి వెంకటరమనాయుడు, తదితర బిజెపి నాయకులు మంత్రితో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధుల పాలిట వరం

### పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 1)**

దొరవారి సత్రం మండలం పూల తోట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు సోమవారం ఉదయం సచివాలయ సిబ్బంది, , టిడిపి కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల లోపే వృద్ధులకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా క్రింద రూ. 7000 పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని, ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధుల పాలిటవరం అన్నారు, అనంతరం స్థానిక టిడిపి నాయకులు పెన్షన్ దారులు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి సూళ్లూరుపేట స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లిలో పింఛన్ పంపిణీ







**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 1)**

తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణ దశరథ్ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల' చంద్ర బాబు మాట ప్రాకారం రూ.7000లు సచివాలయ అధికారుల ద్వారా పింఛన్ల పంపిణీ చేశారు. తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణ దశరథ్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు , ఉగ్రనారసింహారెడ్డి ఫొటో లకు పాలాభి షేకం చేసి పండుగ వాతావరణంలో పెన్షన్ దారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పెన్షన్ దారులు , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్ట్ ప్రయోజనంపై చర్యలు

## కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)**

వెలుగొండ ప్రాజెక్ట్ ప్రయోజనం ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ సంబంధిత పనుల స్థితిగతులు, వీటిని పూర్తి చేసేందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, పునరావాస పునఃనిర్మాణ పనులు, మౌలిక సదుపాయాలు, వన్ టైమ్ సెటిల్ మెంట్ (ఓ.టి.ఎస్), పి.డి.ఎఫ్., కోర్టు కేసులు, తదితర అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబరులో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున పెండింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని ఆమె అన్నారు. తక్కువ బడ్జెట్ తో త్వరగా పూర్తయ్యేలా పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. అబూత్ అలీమ్ ను ఆదేశించారు. నిర్వాసిత గ్రామాలలో పర్యటించి ప్రజల అభ్యంతరాలు, సమస్యలను తెలుసుకుని తనకు నివేదించాలని జాయింట్ కలెక్టర్ కి చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ. మురళీ మోహన్, ఆర్.డబ్ల్యు. ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఝాన్సీ లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# సింగరాయకొండ వద్ద విమాన లాండింగ్ పూర్తి పై పార్లమెంటులో ప్రశ్నించిన మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)**



పార్లమెంటు సమావేశాలలో రూలు 377 క్రింద ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రకృతి వైపరిత్యాలు, కార్యాచరణ ఆకస్మిక పరిస్థితులు సంభవించినపుడు విమానాలు దిగుటకు ఎమర్జెన్సీ లాండింగ్ ఫెసిలిటీలు ఏర్పాటు చేసే క్రమంలో ఒంగోలు పార్లమెంటు పరిధిలో శింగరాయకొండ వద్ద కూడా 3.60 కి.మీ. మేర ఒకటి వారి మార్గదర్శకత్వంలో ఎంపిక చేసి చేసినందుకు మొదట ప్రధాన మంత్రికి, కేంద్ర రోడ్డు రవాణా - హైవేల శాఖా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ లాండింగ్ ఫెసిలిటీకి సంబంధించి నేషనల్ హైవే అథారిటీ, కాంట్రాక్టర్ మధ్య 26-12-2019 అగ్రిమెంటు జరిగి, ప్రధాన సివిల్ పనులు 20-12-2021 నాటికి పూర్తయినవి. 28-07-2021తేదీన భారత విమాన సంస్థ మరియు నేషనల్ హైవే అథారిటీ వారు జరిపిన జాయింటు ఇన్స్పెక్షనులో మైనర్ బెండ్స్ (చిన్న వంకలు), కర్వ్ (మలుపు)లను గుర్తించారు. ప్రాజెక్టు డైరెక్టర్, నేషనల్ హైవే అథారిటీ, నెల్లూరు, విమాన సంస్థ, కాంట్రాక్టర్లు , సలహాదారులు జరిపిన జాయింటు తనిఖీలో చిన్న వంకలును , మలుపును వాటిని నిటారుగుగా వేయుటకు గల అవకాశాలను అన్వేషించడం కూడా జరిగిందని తెలిపారు. సదరు పనులకు, భూ సేకరణకు రూ.26.60 కోట్లు అంచనాతో విజయవాడలోని నేషనల్ హైవే అథారిటీ రీజినల్ ఆఫీసరు ఆమోదానికి 25-01-2023న పంపడంకూడా జరిగింది. 17 నెలల గడచినను దీని నిర్మాణం పూర్తికాలేదని, త్వరితగతిన పూర్తిచేయవలసినదిగా కేంద్ర మంత్రి ఆదేశాలు ఇచ్చినా, సదరు పని ఇప్పటికీ పెండింగులోనే ఉందన్నారు. ఈ పనికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అంచనాను వెంటనే ఆమోదించి జాతీయ ప్రాధాన్యత సంతరించుకున్న ఈ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు రావలసినదిగా కేంద్ర రోడ్డు రవాణా - హైవేల శాఖా మంత్రిని మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు.

# రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**(షణ్ముఖ వెలుగు, వెల్దుర్తి, జులై 1)**

వెల్దుర్తి మండల పరిధిలోని ఉప్పలపాడు నుంచి దుర్గి మండలంలోని ముటుకూరు మీదుగా దుర్గి వరకు నిర్మాణం తలపెట్టిన రహదారి నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించారు. 17.6 కిలోమీటర్ల మేర నిర్మించనున్న రహదారి నిర్మాణానికి నాబార్డ్ ద్వారా రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే మొదటి ప్రాధాన్యతగా వేగవంతంగా నాణ్యతలో రాజీ పడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. అనంతరం ప్రొక్లయినర్ ను నడిపి జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)**

టిడిపి ప్రభుత్వం ఏర్పడి మొదటిగా పెన్షన్లు పెంచిన శుభ సందర్భంలో సోమవారం పింఛన్ల పండుగ కార్యక్రమంలో భాగంగా 23వ డివిజన్ పరిధిలోని కోటవీధి. అరువపాలెం, దండుపాలెంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం. చరిత్రలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటికెళ్లి పింఛన్ ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇనిమెర్లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై1)**

మండలంలో ఇనిమెర్ల గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సోమవారం ఒక పండగ వాతావరణం లో పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ స్వయంగా పింఛన్‌దారుల ఇంటికి వెళ్లి పెంచిన పెన్షన్లు 4వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి 3వేలు మొత్తంగా రూ.7000 దివ్యాంగులకు రూ.6000 కిడ్నీ బాధితులకు రూ.10,000 ఇంటింటికి తిరిగి పింఛన్ పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పింఛన్ దారులకు చెప్పిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఒంటి పెంట కొండారెడ్డి ,గాజులపల్లి రవణమ్మ, శ్యామల రోశమ్మ, శ్యామల, కొండయ్య, ఒంటిపెంట గిరిజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో పెన్షన్ పంపిణీ









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)**

ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తే 4000 రూపాయలు పెన్షన్ పెంచుతానని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగింది,



టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెన్షన్ దారులకు 4000 పెంచి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు

ఒంగోలు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, సచివాల సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పెన్షన్‌ను అందజేశారు. పెన్షన్ దారులు సంతోషాన్ని వ్యక్తపరిచి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు నియోజక వర్గంలోని 50 డివిజన్ల టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పంపిణీ చేసిన వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 1)

ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పండుగను ఊరువాడ ఘనంగా నిర్వహిస్తున్నట్లు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని చాపలమడుగు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల సొమ్ము పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారని ఆ మేరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే సంబంధిత పత్రంపై సంతకం చేశారని ఎరిక్షన్ బాబు గుర్తు చేశారు. సచివాలయం సిబ్బందితో అన్ని శాఖల సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి పింఛన్‌ను వృద్ధులు, దివ్యాంగులకు అందిస్తారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రజా ప్రభుత్వం ఇదన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే చంద్రన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలందరి అశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందన్నారు. ఎన్నికలకు ముందే మేనిఫెస్టోలో చెప్పినట్లు పెన్షన్‌ను ఒకే సారి 1000 పెంచామని 4000 పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ఇకపై 6000 పంపిణి చేస్తున్నామన్నారు. సంక్షేమ పాలకుడు సామాజిక పెన్షన్ విధానానికి ఆద్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరుమీద పెన్షన్ల కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇకపై ఇంటికి వచ్చి పింఛన్‌లను పంపిణీ చేస్తారన్నారు. ప్రజల భద్రత మా బాధ్యత అన్నారు. ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని, ఎప్పుడూ మంచి చేయాలన్న తలంపుతో ఉన్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఏరిక్షన్ బాబు కోరారు. గత ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలను చిదిమేసిందన్నారు. పింఛన్‌ను రూ.3వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి అమలు చేయలేదన్నారు. ఒక్కసారి ఇవ్వా ల్సిన రూ.1000ని ఏడాదికి రూ.250 మాత్రమే పెంచి చివరి ఏడాది వరకు ఇస్తూ అవ్వాతాతలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. పేదల ఇంట ఆనందం నింపాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ రోజు ఇచ్చే 4000తో పాటు ప్రక టించిన నెల నుంచి ఏప్రిల్, మే, జూన్‌కు 1000 చొప్పున 3000 అదనంగా కలిపి మొత్తం 7000 ప్రజలకి అందిస్తున్నామన్నారు. మండలంలో పలుగ్రామాలలో పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. పుల్లలచెరువు టీడీపీ నాయకులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. లబ్ధిదారులకు ఇంటివద్దే 7 వేల రూపాయలు అందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ను 4 వేల రూపాయలకు పెంచారని లబ్ధిదారులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విలియమ్స్, పుల్లల చెరువు టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు భోగోలు సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, శనగ నారాయణ రెడ్డి, ఉప్పల హనుమంత్,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలు, పల్లెల్లో కూటమి ప్రభుత్వం తొలి పండుగ

## జనసేన పార్టీ నాయకులు వల్లూరు రాజా



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 1)

ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పండగలు ప్రారంభం 7000 రూపాయలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీతో తొలి పండుగ నేడు జరుపుకుంటున్నారని జనసేన పార్టీ నాయకులు వల్లూరు రాజా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీ ఇచ్చిన విధంగా మూడవ సంతకం జులై ఒకటో తేదీ నుంచి ఇకపై 4000 రూపాయలు పింఛన్ ఇవ్వనట్లు సూళ్లూరుపేట జనసేన పార్టీ నాయకులు వల్లూరు రాజా తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కోటపోలూరు గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి సుమతి ఆధ్వర్యంలో వల్లూరు రాజా చేతుల మీదుగా పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. అదేవిధంగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ టిడిపి కూటమి నేతలతో కలసి పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పింఛన్ పంపిణీ కార్యక్రమం అర్బన్ లో మొత్తం 3621 పింఛన్ లబ్ధిదారులు ఉన్నట్లు అందరికీ ఇంటి వద్దకే వెళ్లి తమ పార్టీ నాయకుల సమక్షంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# అన్న మాట నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)

మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక పింఛన్లు 4000 రూపాయలు పెంచడం, ఏప్రిల్, మే,జూన్,నెలల 1000 రూపాయలతో కలిపి మొత్తం 7000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం కనిగిరి మండలం తుమ్మ కుంట పంచాయతీలో తుమ్మకుంట గ్రామం శ్రీరంగాపురం సచివాలయాల సిబ్బందితో కలిసి ఉదయం 6.00 గంటల నుంచి పింఛన్లు అవ్వ, తాతలకు పంపిణీచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు గాయం తిరుపతిరెడ్డి, కార్యకర్తలకు, రామకృష్ణ, బాల గుర్రప్పడు, శ్రీను, రామయ్య, బాలుడు, శీను, రత్తయ్య, వెంకటసుబ్బయ్య, యేసు, అచ్చయ్య, నాగయ్య, మాసిపోగు చిన్న, నారబోయిన కొండయ్య,పాలడుగు నాగేశ్వరరావు,తుపాకుల యోగియ, బత్తుల బాలయ్య, బత్తుల లక్ష్మయ్య, యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)

ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ జులై 7 సందర్భంగా మందకృష్ణ మాదిగ ఫిలిప్ మేరకు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలోని గుమ్మల కర్ర గ్రామ జంక్షన్ వద్ద ఎంఆర్పిఎస్ జెండాను ఎగురవేయడానికి జేపీ రాజు మాదిగ గూడూరు శేఖర్ మాదిగ, కుమ్మరి కుంట రాజు మాదిగ, వీరి ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ జులై 7 నాటికి దాదాపు వెలిగండ్ల మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేసి జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా వెలిగండ్ల మండల కమిటీలను మొగులూరు కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆ కమిటీలను ఎన్నుకునే సందర్భంగా అందరూ మండలంలోని మాదిగ సోదర, సోదరీమణులందరూ ఆ కార్యక్రమానికి హాజరై ఆ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కాటూరివారిపాలెంలో పెన్షన్‌ల పండగ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి మండల తెలుగుయువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో కాటూరివారిపాలెంలో సోమవారం అట్టహాసంగా పెన్షన్‌ల పండుగను ప్రారంభించారు. ముందుగా స్థానికంగా ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి కాటూరి నారాయణ స్వామి ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో పెన్షన్‌లను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత చేతకాని పాలన లాగా ఇచ్చిన మాట తప్పి, విడతల వారీగా పెంచటం కాకుండా ఒకే సారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వటమే కాక, ఇచ్చిన హామీ ప్రకారం గత మూడు నెలల నుంచి పెంచిన పెన్షన్‌తో కలిపి రూ.7 వేలు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, సీనియర్ సిటిజన్ మాకినేని నారాయణరావు, బూత్ కన్వీనర్లు కాటూరి హనుమంతరావు, ఉప్పు బాబు, దెందులూరు వెంకటరావు, తానికొండ వెంకట్రావు, సామంతపూడి నాగేశ్వరావు, గ్రామ తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

# కంపు కొడుతున్న సాయి రోడ్డు మీద మురికి నీరు

## పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 1)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్‌లో కంపు కొడుతుంది అధికారుల నిర్లక్ష్యం మూలంగా డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. రోడ్డు దాటాలంటే మురికి నీటిలో నుంచి పోవాల్సిన దుస్థితి. సాయి నగర్ ప్రజలకు ఏర్పడింది. సోమవారం ఉదయం 6 గంటలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ మురికి కంపుకు తట్టుకోలేక ముక్కులు మూసుకున్నారు. పారుశుధ్య కార్మికుల సైతం కాలవను సక్రమంగా తీయకపోవడం కాలవలో మట్టి పేరకపోవడంతో సాయి నగర్‌లో దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దుకాణదారులు చెత్తాచెదారం వాటర్ బాటిల్స్ కాలువలో వేయడంతో చెప్తా వద్ద నిలిచిపోతుంది. దీంతో మురుగు నీరు ప్రతిరోజు రోడ్డుపైకి చేరుతుంది. మున్సిపాలిటీ అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని, ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారు తప్ప చెత్త రాకుండా జల్లెడ ఏర్పాటు చేయాలని కోరినా మునిసిపల్ శాఖ అధికారులు ఎవరూ స్పందించడం లేదు. ఇప్పటికైనా సాయి నగర్‌లో సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుచున్నారు.

# వృద్ధులకు అన్నదానం





(షణ్ముఖ వెలుగు , కనిగిరి టౌన్, జులై 1)

కనిగిరి మున్సిపల్ చైర్మన్ షైక్ అబ్దుల్ గఫార్ 60వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా కనిగిరి పట్టణంలోని వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చేతులు మీదిగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమణబోయన ప్రశాంతి శ్రీనివాసులు, దాసరి మురళి, కనిగిరి మార్కెట్ యార్డు డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు. కేతినేని పెద్దన్న,శ్రీహరి పాల్గొన్నారు.

# పొదిలిలో అట్టహాసంగా పెన్షన్‌ల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

నగర పంచాయతీ పరిధిలోని 1వ సచివాలయం పరిధిలోని లక్కిశెట్టిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున సోమవారం అందజేశారు. పెన్షన్‌ల పంపిణీ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంచాల శేషు, సొంగ కొండలు, కుంచాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

7వ వార్డులో ......

నగర పంచాయతీ పరిధిలోని 7వ వార్డులో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ అధికార ప్రతినిధి షబ్బీర్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సచివాలయ సిబ్బందితో పెన్షన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు నాగేశ్వరావు, విజయ్, ముల్లా నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# వెలిగండ్లలో పింఛన్‌ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జులై 1)

టీడీపీ ప్రభుత్వం వచ్చిన నెల లోపు దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో పేదలు కు ఇచ్చిన మాట కోసం మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.3000 ఉన్న వృద్ధాప్య పింఛన్ రూ.4000లకు వివిధ రకాల పింఛన్‌లను భారీ మొత్తంలో పెంచి ఆ మొత్తాన్ని సోమవారం కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో పంపిణి చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీఎంకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో పత్రిక విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం అంటే టీడీపీ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చిలకళ కృష్ణారెడ్డి,మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మౌలాలి, సంపతి రాజ గోపాల, కొండూ భాస్కర్ రెడ్డి, కీసరి రమణారెడ్డి, బొబ్బా రమణా రెడ్డి, భూపాల్ రెడ్డి, సలోమాన్ రాజు గంజి రాజ శేఖర్ రెడ్డి, యడ్ల కొండారెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శ్రీనివాసులు, పలువురు పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణ చర్యలు

- సత్వర న్యాయం అందిచడమే లక్ష్యం
- జిల్లా అడిషనల్ ఎస్పీ కె నాగేశ్వరరావు
- 55 ఫిర్యాదులు దాఖలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)
ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ, పోలీస్ అధికారులు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుంచి ప్రజలు నేరుగా వచ్చి తమ ఫిర్యాదుదారులను రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు, ఐసీసీఆర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్సై రజియా సుల్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)
దామచర్ల జనార్ధన్ అఖండ మెజార్టీతో గెలిస్తే తిరుపతికి వస్తామని ఒంగోలు టిడిపి నాయకులు మొక్కుకున్నారు. అయితే తిరుమల తిరుపతి డీజేఆర్ గెలుపు మొక్కు తీర్చుకోవడం కోసం వెళుతూ తిరుమల, తిరుపతి పాదయాత్ర మార్గం మధ్యలో తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఎంపేడు గ్రామం నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సచివాలయం సిబ్బంది, స్థానిక కార్యకర్తలతో కలిసి వృద్ధులకు, వికలాంగులకు, వితంతులవుకు ఫించన్ పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 29వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)
టిడిపి ప్రభుత్వం ఏర్పడి, ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3000 నుండి 4000 పెంచడంతో ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆదేశాల మేరకు ఈరోజు ఒంగోలులోని 29వ డివిజన్‌లో పెద్ది శెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో ప్రతి ఇంటికి తిరిగి పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వడం జరిగింది. పెన్షన్ దారులు సంతోషంగా తీసుకుంటూ నారా చంద్రబాబునాయుడు గారిని దీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజి విజయలక్ష్మి, తదితర డివిజన్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలా సామాజిక పెన్షన్ల పంపిణీ







(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై1)
సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం పామూరు మండలంలో పండుగల నిర్వహించారు. పామూరు మండలంలోని టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బైరెడ్డి, జయరాం రెడ్డి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకు లాగా 3000 రూపాయలకు ఉన్న పింఛన్ ను ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు పెంచారన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో ఇప్పటివరకు పెన్షన్ పెంపులో రూ.2850 పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కవిటి సుబ్బయ్య, మోరబోయిన గంగరాజు, ఉప్పలపాటి హరిబాబు, గుంటుపల్లి శీను, అడుసుమల్లి ప్రభాకర్, నర్సింగ్ సాంబయ్య, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు హర్షనీయం

కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 1)
రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పెన్షన్లను భారీగా పెంచడం హర్షనీయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని కాశిరెడ్డి గిరిజన కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ లబ్ధిదారులకు స్వయంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అవ్వ తాతలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6వేలు ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా గత మూడు నెలల బకాయిలు ఒక్కొక్కరికి రూ.1000లు చొప్పున పెంచి పెంచిన పెన్షన్ తో కలిపి ఇవ్వడం హర్షిని ఏమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలైన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల కోసం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యానాది సంఘ నాయకులు అంజయ్య రాపూరి మురళి టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాపూరి శ్రీను, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దీపురంలో "ప్రతి ఇంటా ఆనం"







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై_1)
సిద్దీపురంలో "ప్రతి ఇంటా ఆనం"...పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలైంది. తెలతెలవారుతుండగా పింఛన్ల పంపిణీకి అధికారగణం, ప్రజాప్రతినిధులు కదిలారు. ప్రతి ఇంటికి వెళ్లి అవ్వా ఇదిగో పింఛన్ సొమ్ము రూ. 7వేలు.... తాతా ఇదిగో రూ. 7వేలు... అంటూ అధికారులు అందిస్తున్న వేళ....అవధులు లేని అవ్వాతాతల ఆనందహేళ మొదలైంది. నెల్లూరు జిల్లా సంగం మండలం సిద్దీపురంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రూ. 7 వేలు పింఛన్ సొమ్మును స్వయంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు. పెరిగిన పింఛన్ రూ. 4 వేలు, మూడు నెలల బకాయిలు 3వేలు మొత్తం రూ. 7వేలు అందజేయడం పట్ల అవ్వాతాతలు, అక్క చెల్లెమ్మలు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మొదటి నెలలోనే నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జేజేలు పలుకుతూ పింఛన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబు, పవన్‌కల్యాణ్, దామచర్ల ఫోటోలకు క్షీరాభిషేకం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)
పింఛన్ పెంపు సందర్భంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కి దామచర్ల జనార్ధన్ రావుకి 29వ డివిజన్‌లో 29వ డివిజన్ అధ్యక్షులు వరలక్ష్మి చంద్ర ఆధ్వర్యంలో పెన్షన్ లబ్ధిదారులచే పాలాభిషేకం చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ దాయనేని ధర్మారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు,గుంజి విజయలక్ష్మి,పోతంశెట్టి దుర్గాప్రసాద్,డీలక్స్ మస్తాన్ ఆటో మస్తాన్,సయ్యద్ రబ్బాని, పోతంశెట్టి శ్రీపాద సాయి, ఎండ్లూరి నాగేశ్వరరావు,కల్లగుంట మస్తాన్ బాబు,షేక్ సర్దార్,షేక్ దేవరకొండ నవీన్ బాబు, షేక్. షాహినా,ముత్యాల రవణమ్మ, మేకల నారాయణ, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు జనసేన నాయకులు ఏలూరి వెంకటేష్, తదితర కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.